18 సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బుద్ధి చెప్పండి

- ఈనెల 18 కేటీఆర్ రైతు దీక్షను విజయవంతం చేయండి
- రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పల వెంకటేష్ గుప్తా



2లో

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 13 ) : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి గ్రామంలో సిసిరోడ్డు, గ్రామ పంచాయితి బిల్డింగ్ నిర్మాణం, ముట్పూర్ గ్రామంలో సిసిరోడ్డు ఎస్సి మ్యునిటి హాల్, ఉత్తరాస్‌పల్లి గ్రామంలో సిసిరోడ్డు, గంగన్న గూడ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం కొందుర్గు మండల కేంద్రంలో సిసిరోడ్డు, అంగన్‌వాడి భవనం, చిన్న ఎల్కిచర్ల గ్రామంలో కల్వర్టు సిసిరోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. మిగతా 2లో

కోమటికుంటలో అక్రమ నిర్మాణాలను

# నేలమట్టం చేసిన హైడ్రా




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని కోమటికుంట చెరువు ఎఫ్టిఎల్ పరిధిలో అక్రమ కట్టడాలను హైడ్రా తొలగించింది. స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగగా, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి ప్రకృతి రిసార్ట్స్, ప్రకృతి కన్వెన్షన్ నిర్మాణాలకు అనుమతులు లేవని నిర్ధారించారు. అధికారుల నివేదికల ఆధారంగా హైకోర్టు అక్రమ నిర్మాణాల తొలగింపుకు ఆదేశాలు ఇచ్చింది. 30 రోజుల గడువు కోరినా, నిర్మాణాల తొలగింపు ఆలస్యమైన నేపథ్యంలో హైడ్రా నేరుగా రంగంలోకి దిగి కూల్చివేత చేపట్టింది. పట్టణ అభివృద్ధికి భూకబ్జాలను ఉపేక్షించబోమని హైడ్రా స్పష్టం చేసింది.

# ప్రైవేటు బడుల్లో విద్యార్థుల ప్రాణాలకు రక్షణేది...?

- బహుళ అంతస్తుల భవనాల్లో పాఠశాలల నిర్వహణ
- భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలు
- ఇరుకు గదుల్లో మగ్గుతున్న బాల్యం
- కార్పొరేట్ పేరుతో దోచుకుంటున్న వైనం
- కాసులిస్తే అంతా ఒకే
- నిద్రమత్తులో మండల విద్యాశాఖ అధికారి

3లో



హోం వర్క్ చేయలేదని విద్యార్థుల బట్టలు విప్పించిన సెంట్ మేరీస్ పాఠశాల

ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటాపాటలతో బాల్యాన్ని ఆస్వాదిస్తూనే విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన చిన్నారుల బాల్యాన్ని ప్రైవేటు విద్యాసంస్థల అక్రమ వ్యాపారులు చిదిమేస్తున్నారు. కార్పొరేట్ మాయాజాలంతో రంగుల భవనాలను అందంగా చూపించి... తల్లిదండ్రులను బుట్టలో వేసుకుని ధనార్జనే ధ్యేయంగా తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. కనీసం విద్యాసంస్థకు అవసరమైన పద్ధతిలో భవన నిర్మాణం లేకపోయినప్పటికీ అడ్డదారిలో అనుమతులు పొందిన పాఠశాల యాజమాన్యం కరపత్రాల్లో హంగులను చూపించి మోసాలకు తెరతీయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు మోస పోతున్నారు. మేడ్చల్ నడిబొడ్డున సాగుతున్న ఈ విద్యావ్యాపారంపై సూర్య ప్రత్యేక కథనం.

భూములను ఇచ్చే లగచర్ల రైతులకు

# ఒకే దఫాలో నష్టపరిహారం

- అప్రూవ్ లేఅవుట్ ప్రకారం ఇంటి స్థలాలు
- ఎకరానికి 20 లక్షలు 150 గజాల ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు
- అర్హత గల మేరకు ఇంటికి ఒక ఉద్యోగం
- లగచర్ల రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13)ః పారిశ్రామిక వాడకు భూములను ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు ఒకే దఫాలో నష్ట పరిహారాన్ని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మిగతా 2లో

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**మొదటిపేజీ తరువాయి...** ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అన్ని పథకాలను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధితో పాటు రైతులకు ఋణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తానని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశ అభివృద్ధి సాద్యం అవుతుందని పేర్కొన్నారు. మహిళలలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, జితేందర్ రెడ్డి,సయ్యద్ షాదిక్, సిఎసిఎస్ చైర్మన్‌దామోదర్‌రెడ్డి, గోవర్ధన్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, చెరుకుపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ రాంచెంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జివి కృష్ణయ్య, అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

# మిస్సింగ్ కేసును ఛేదించిన షాబాద్ పోలీసు బృందం




షాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 13 ) : సిఐ కాంతా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 08న షాబాద్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు అయింది.మండల పరిధిలోని మన్మర్రి గ్రామానికి చెందిన జటని సత్యమ్మ (60) ఇంట్లో నుండి షాద్ నగర్ కు వెళ్లి తిరిగి రాలేదు.దీంతో భర్త అంజయ్య షాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అనంతరం పోలీసులు మహిళ మిస్సింగ్ కేసు నమోదు చేశారు.ఈ నెల 10న షాద్ నగర్ మండల పరిధిలోని రంగంపల్లి దగ్గర గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం అయింది.మృత్యురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసును విచారణ చేయగా చౌదరిగూడ మండల పరిధిలోని కాసులాబాద్ కు చెందిన వత్యావత్ అనిల్ కుమార్ అనే వ్యక్తి జటని సత్యమ్మను కారులో ఎక్కించుకొని రంగంపల్లి శివారులో ఆమెను హత్య చేసి ఆమె దగ్గర ఉన్న వెండి నడుము గొలుసు,బంగారు గుండ్లు, కమ్మలు, కడియాలు, మెట్టెలు తీసుకొని పారిపోయాడు.సీసీ కెమెరాల ఆధారంగా కారు నెంబర్ గుర్తించి నిందితుని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించడంతో నిందితుని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు.విలేకరుల సమావేశంలో ఎస్సై సతీష్,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బుద్ధి చెప్పండి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13) రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పాలని దీనికి నిరసనగా ఈనెల 18న కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని మాడుగుల ఆమనగల్లు ప్రధాన రహదారి పక్కన ఉన్న.ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్షను ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా తెలిపారు. గురువారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. కడ్తాల్?మమాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ నాయక్ .డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా. రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎల్ ఎన్ రెడ్డి.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి .లతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయక రైతు, ప్రజలను నిరుద్యోగులను మోసం చేస్తుందని ఆరోపించారు. మా నాయకుడు కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రైతు వ్యతిరేక నిరసన దీక్షకు కల్వకుర్తి నియోజకవర్గం లోని బిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. పట్టణంలో ఈనెల18ననిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు నిరసన దీక్ష సభా స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో .లచ్చిరాం నాయక్, సయ్యద్ ఖలీల్, గుత్తి బాలస్వామి, రమేష్ నాయక్, వడ్డే వెంకటేష్, వరికుప్పల గణేష్, సాయిలు, యాదయ్య, సతీష్, శివకుమార్, హేమ్లా నాయక్, గణేష్ నాయక్, శివ, సైదులు గౌడ్, ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూములను ఇచ్చే లగచర్ల రైతులకు

# ఒకే దఫాలో నష్టపరిహారం



**మొదటిపేజీ తరువాయి...** గురువారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు కోసం అసైన్డ్ భూములకు సంబంధించిన దుద్యాల్ మండలం లగచర్ల గ్రామ రైతులతో కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... పారిశ్రామిక వాడకు భూములను ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు చెక్కుల రూపంలో నష్టపరిహారంతో పాటు అప్రూవ్ లేఅవుట్ ప్రకారం ఇంటి స్థలాలను కేటాయించడం జరుగుతుందన్నారు.భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు, రైతుల సూచనలు తదితర అంశాలపై జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగింది. లగచెర్ల గ్రామంలోని సర్వే నెంబర్ 102 లో 36 మంది రైతులకు సంబంధించిన 58 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి సర్వే నెంబర్ భూమిలో 5 మంది రైతులు మరణించగా వారి వారసులుగా సోమవారంలోగా సమ్మతి పత్రాలను అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఎకరానికి 20 లక్షలు, ఎకరానికి 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అర్హతల మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల తహసిల్దార్ కిషన్, లగచెర్ల రైతులు పాల్గొన్నారు.

# కెఎల్ఆర్‌ను 15న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి ఆహ్వానించిన నేతలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 13): ఈనెల 15వ తేదీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని గిరిజన నాయకులు ఆహ్వానించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని తుక్కుగూడ కార్యాలయంలో కలిసిన నాయకులు మీర్పేట్ కార్పొరేషన్లో జరిగే సేవాలాల్ జయంతి కార్యక్రమానికి రావాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు కోరారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం వరకు జరిగే గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతిలో సేవకుడిగా పాల్గొంటారని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఎస్టీ సెల్ నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# దర్గా ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13):మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని పహాడి షరీఫ్ లోని దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా, ఉత్సవాలకు రావాల్సిందిగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిని, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డిని ఆహ్వానించిన పహాడి షరీఫ్ దర్గా కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండగలను జరుపుకోవాలని కోరారు. పహాడి షరీఫ్ దర్గా అతి ప్రాచీనమైనదన్నారు. ఉత్సవాలకు కిచ్చేన్నగారి లక్ష్మా రెడ్డి, దేప భాస్కర్ రెడ్డి సహకారంతో మహేశ్వరం నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ యూసుఫ్ ఖాద్రీ రూ. 1లక్ష విరాళాన్ని అందజేశారు. అలాగే భక్తులకు త్రాగడానికి 2 వేల వాటర్ బాటిల్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, పందుల వెంకటేష్, జ్ఞానేశ్వర్ యాదవ్, బాబా, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంఘం నూతన కమిటీ



కందుకూరు,మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 13)మండలంలోని కందుకూరు గ్రామంలో నవయుగ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కోడిగంటి కృష్ణ, ఉపాధ్యక్షులు కొమ్మగల్ల ఉదయ్‌కిరణ్, ప్రధానకార్యదర్శులు కొమ్మగల్ల రాకేష్, కోడిగంటి అనిల్, కోశాధికారి గిరి, విద్యాకార్యదర్శులు కె.ప్రవీణ్, కె.అఖిల్, క్రీడలు రవి,శివ, ప్రచారకార్యదర్శి శివ గోపాల్, ఆర్గనైజర్స్ మనోహర్, యాదయ్య,చెన్నయ్య,రవి, నరేష్, జగన్, సలహదారులు శ్రీనివాస్, రాజు, కృష్ణ, రవిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చెన్నయ్య ( ఆర్టీసీ). యాదయ్య,అవినాష్,చెన్నయ్య భూమేష్,గిరి, బాల్‌రాజ్, బావయ్య,కృష్ణ,కుమార్,అజయ్,జి.శ్రీకాంత్,భిక్షపతి,రవి,శ్రీకాంత్ పీఎస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని చంపిన కొడుకు జీవిత ఖైదు విధించిన కోర్టు



షాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 13 ) : మద్యం మత్తులో ఆదమరచి కన్నతండ్రిని కడతేర్చిన కసాయి కొడుకు కు జీవిత ఖైదు పడింది.వివరాల్లోకి వెళ్తే షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 2022 లో దామర్లపల్లి కి చెందిన బోకుల వెంకటేష్(47సం)తండ్రి రామయ్య ను మద్యం మత్తులో తలపై కొట్టి చంపడం జరిగింది.ఈ కేసుకు సంబంధించిన తీర్పును గురువారం ఎల్ బి నగర్ కోర్టులో జడ్జి కవిత ముద్దాయి వెంకటేష్ కు జీవిత ఖైదు శిక్ష విధించిందని తెలిపారు.

# ఎంఈఓ, డీఈఓలను వెతికి పెట్టండి

● ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ ● శ్రీ చైతన్య టెక్నో స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ నాయకులు ● విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉండడం వల్లే విద్యార్థులపై ఫీజుల వేధింపులు జరుగుతున్నాయి ● శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ముందు ధర్నా చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



ఎంఈఓ, డిఈఓలను వెతికి పెట్టాలని ఎస్ఐ అశోక్‌కు వినతిపత్రం ఇస్తున్న రాథోడ్ సంతోష్

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13) :**
ఫీజు కట్టలేదని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల యజమాన్యం వేధింపులతో విద్యార్థిని అఖిల ఆత్మహత్యకు కారకులైన శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టి, పాఠశాల గుర్తింపు వెంటనే రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. మేడ్చల్ మండల పరిధిలోని విద్యార్థులపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల వేధింపులు జరుగుతున్న మేడ్చల్ మండల విద్యాధికారి అందుబాటులో లేవకపోవడంతో మండల విద్యాధికారి నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాథోడ్ సంతోష్ గురువారం మేడ్చల్ మండలంలోని శ్రీ చైతన్య పాఠశాల ముందు మేడ్చల్ మండల ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల నుంచి ఎంఈఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి శ్రీ చైతన్య స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉన్న కిందిస్థాయి సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ మేడ్చల్ మండలంలోని విద్యాధికారులు మొద్దు నిద్రలో ఉండడం వల్లనే పాఠశాలల్లో ఫీజు పేరిట విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. విద్యశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తుందన్నారు. శ్రీ చైతన్య పాఠశాల ఫీజు వేధింపు విషయంపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విచారణ జరిపించి వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.




ఖాళీ కుర్చీకి వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**ఎంఈఓ, డీఈఓలను వెతికి పెట్టండి: రాథోడ్ సంతోష్**
విద్యార్థిని మృతికి కారకులైన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీ చైతన్య పాఠశాల ముందు ధర్నా చేసిన అనంతరం పాఠశాల నుంచి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు కూర్చుని ధర్నా నిర్వహించారు. కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) లేకపోవడంతో ఖాళీ కుర్చీకి వినతి పత్రం ఇచ్చారు. మేడ్చల్ మండలంలో ఎంఈఓ, జిల్లాలో డీఈఓ కనబడటం లేదని వెతికి పెట్టగలరని విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద బందోబస్తులో ఉన్న ఎస్ఐ అశోక్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. విద్యాధికారుల నిర్లక్ష్యం వల్లే శ్రీ చైతన్య పాఠశాల వేధింపులతో పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు అదేవిదంగా ఫీజులు కట్టాలని విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్, మండల ఉపాధ్యక్షుడు సంపత్, ప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, చరణ్ సాయిరాం శంకర్ శ్రీనివాస్ భూపతి వెంకటేష్, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.




మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## పలువురు పంచాయతీ కార్యదర్శులు బదిలీ

తాండూరు రూరల్, మేజర్ (ఫిబ్రవరి 13) :
మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. కోటబాసుపల్లి పంచాయతీ కార్యదర్శి లాలప్పను పెద్దేముల్ మండలకేంద్రానికి బదిలీ చేశారు. సంకిరెడ్డిపల్లి పంచా యతీకార్యదర్శి శీరిషను చిట్టిఘనాపూర్ ,, చిట్టిఘ నాపూర్ పంచాయతీ కార్యదర్శి నవనీతను గోనూర్ గ్రామానికి బదిలీ చేశారు. గోనూర్ పంచాయతీ కార్యదర్శి రశీద్ ను రిజర్వుడ్లో పెట్టారు. అకస్మాత్తుగా బదిలీ చేయడంతో పంచాయతీ కార్యదర్శులు గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రాంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులను కలిసారు. సాధరణ బదిలీ చేసినట్లు ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శులకు తేల్చిచెప్పారు.

## కందనెల్లితండా యాడీ బాపు గుట్టపై ... జాగో బంజార సమాజ్ పోస్టర్ విడుదల

● ఈ నెల 20న సేవాలాల్ మహారాజ్ 315వ వేడుకలు




పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13):ఈ నెల 20న పెద్దేముల్ మండల కందనెల్లితండా సమీపంలోని యాడీ బాపు గుట్టపై బంజారాల ఆరాధ్య దైవం భగవత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహరాజ్ 315వ అవతార మహోత్సవ . బంజారాల అధ్యాత్మిక వేడుకల సందర్భంగా యాడీ బాపుగాట్ దేవస్థాన అధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు రాథోడ్ రమావత్ సురేందర్‌నాయక్ మహరాజ్, ధర్మకర్త రమావత్ శాంతదేవి చేతుల మీదుగా ఈ నెల 20న జరుగు పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు.బంజార జాతీ బాషా సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం, బంజార ధర్మ స్థాపన కోసం జరుపబడుతున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు స్వచ్చదంగా పాల్గొని కార్యకక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఉదయం 11.30 నిమిషాలకు భోగ్‌పూజ ,12.30 నిమిషాలకు అన్నధాన కార్యక్రమం ఉంటుందన్నారు.

**ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా....**
శ్రీ శ్రీ శ్రీ బాపుసింగ్ మహరాజ్ గారు.
ఫోహరదేవి ఫీఠాధిపతి బంజారాల ధర్మ గురువు.

**ప్రత్యేక అథితులు...**
తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి గారు.
పెద్దేముల్ మాజీ వైస్ ఎంపీపీ మధులత

**గౌరవ అథితులు...**
వాసుపవార్‌నాయక్ భూ కైలాస్ దేవస్థాన వ్యవస్థాపకులు వి. విఠల్ నాయక్ తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బంజార నాయకులు, ధావుర్యా నాయక్ గారు బంజార నాయకులు, కేంద్ర ప్రభుత్వ మాజీ ఉద్యోగస్థులు.

# ప్రైవేటు బడుల్లో విద్యార్థుల ప్రాణాలకు రక్షణేది...?




మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13) :**
మేడ్చల్ పట్టణంలో వెలిసిన పలు ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా కాసులకు కక్కుర్తిపడి అడ్డగోలు వ్యాపారాన్ని నడిపిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల అమాయకత్వంను ఆసరా చేసుకుంటున్న సదరు పాఠశాలల యజమానులు కాగితాలలో పాఠశాల సౌకర్యాలను సృష్టించి భారీ మొత్తంలో చిన్నారులను చేర్పించుకుంటున్నారు. తీరా పాఠశాలలో చేర్పించిన చిన్నారుల తల్లిదండ్రులు ఇదేమిటి బహుళ అంతస్తుల్లో ఇరుకు గదుల మధ్య తరగతులు నిర్వహిస్తున్నారు. ఇలా అయితే మా పిల్లలు చదవడం కష్టమని ప్రశ్నించడంతో త్వరలోనే మీకు చెప్పినట్లుగా మరో ప్రాంగణానికి మారుస్తామని నమ్మబలుకుతున్నారు. బహుళ అంతస్తుల్లో పాఠశాలల నిర్వహణపై పలువురు అభ్యంతరాలు వ్యక్తపరుస్తున్నప్పటికీ తమకేమీ పట్టనట్లుగా యాజమాన్యాలు ప్రవర్తిస్తున్నాయని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**నిద్ర మత్తులో మండల విద్యాశాఖ అధికారులు :**
అనుమతులు పొందిన అని చెప్పుకుంటున్న పాఠశాలలు రెండంతస్తులకు పైబడి ఉన్న బహుళ అంతస్తుల్లో నిర్వహిస్తున్నారు. చిన్నారులు ఊపిరి పీల్చుకునేందుకు సైతం వీలు లేనంత ఇరుకుగా ఉన్న తరగతి గదులను ఏర్పాటు చేసినా విద్యాశాఖ తమకేమి పట్టనట్లుగా నిద్ర మత్తులో జోగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నిబంధనలు, విద్యాహక్కు చట్టం ప్రకారం నిర్ణీత కొలతలలో గదులు, విద్యార్థులు దిగేందుకు మెట్లు (ర్యాంప్) ప్రధానమైనవిగా ఉండాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యాంగా పాఠశాలను నిర్వహిస్తున్నారు. అదే విధంగా ఇలాంటి భవనంలో పాఠశాల నిర్వహంచాల్సి వస్తే తప్పనిసరిగా అగ్ని నిరోధక యంత్ర సామాగ్రి, శానిటేషన్, సౌండ్ లెస్ ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉన్నప్పటికి వాటి జాడే కన్పించడం లేదు. పాఠశాలల చుట్టూ కనీసం అగ్నిమాపక వాహనం తిరిగేంత (ఫైర్ ఫైటింగ్) స్థలంతో పాటు ఎదైనా ప్రమాదం జరిగితే విద్యార్థులను సులువుగా రక్షించే మార్గాలు సైతం పాఠశాల భవనాలకు ఉండాలి. వీటన్నింటిని ఏర్పాటు చేయడానికి ఖర్చు చేయాల్సిన డబ్బులో కొంత మేర విద్యాశాఖాధికారులకు ముట్టచెప్పి తన పని కానిచ్చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులు విరామ సమయంలో ఆడుకునేందుకు కనీసం ఒక ఎకరం నుండి మూడు ఎకరాల ఆట స్థలం వరకు పాఠశాల ఆవరణంలోనే ఉండాలి. కానీ పలు పాఠశాలలకు అనేవి లేకుండా రంగుల కరపత్రాలు సృష్టించిన డిజిటల్ మాయతో ప్రజలను అడ్డంగా దోచుకుంటున్నారు. ఇంత నిర్వాహకానికి పాల్పడుతున్న యాజమాన్యంపై విద్యాశాఖ చర్యలు తీసుకోకుండా మామూళ్ళు పుచ్చుకుని యథేచ్ఛగా వదిలేస్తున్నారు.

**మండలంలోని గత మూడు నెలల కాలంలో జరిగిన పలు సంఘటనలు :**
1. హెూంవర్క్ చేయలేదని మండలంలోని పూడూరు గ్రామంలో గల సెంట్ మేరీస్ పాఠశాలలో విద్యార్థుల చొక్కాలు విప్పించిన వైనం.
2. విద్యార్థి ఫీజు చెల్లించలేదని పాఠశాలలోనే బంధించిన విషయం తెలుసుకున్న తండ్రి నిలదీయడంతో విద్యార్థిని ఇంటి వద్ద దించడానికి ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తున్న ది క్రీక్ ప్లానెట్ స్కూల్ స్టాఫ్.
3. ఫీజు చెల్లించలేదని పిల్లలను బస్సులో ఎక్కించుకోకుండా రోడ్డుపైనే వదిలిపెట్టి వెళ్లిన పూడూరు గ్రామంలో గల సెంట్ మేరీస్ పాఠశాల బస్ డ్రైవర్.
4. ఫీజు చెల్లించలేదని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ రమాదేవి అవమానించడంతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి మృతి చెందిన విద్యార్థిని అఖిల.




సౌకర్యాలు కల్పిస్తున్నామని రంగు రంగుల ఆకర్షణీయమైనా ఫ్లెక్సీతో శ్రీ చైతన్య టెక్నో స్కూల్





విద్యార్థిని ఇంటి వద్ద వదిలేయడానికి వెళుతున్న ది క్విక్ ప్లానెట్ స్కూల్ స్టాప్



శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి మందలించడంతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి మృతి చెందిన విద్యార్థిని అఖిల

# ఈనెల 15 నుంచి పహాడీ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలు









జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13):దక్షనాది రాష్ట్రలలోనే ప్రాఖ్యాతి గాంచిన పహాడిషరీఫ్ లోని హాజరత్ సయ్యద్ బాబా షర్ఫుద్దీన్ సాహెబ్ ఖిబలా సాహెర్ వరి 759 వ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 15 నుంచి 21వరకు కొనసాగుతాయని పహాడీ షరీఫ్ దర్గా మతవల్లి పెద్దలు తెలిపారు. ఈ నెల 15న దర్గా ను శుద్ధి చేస్తారని, అదే రోజు రాత్రి 12 గంటలకు బాలాపూర్ లో బాబా షర్ఫుద్దీన్ నివాసం ఉన్న ప్రాంతం నుంచి సందల్ ఊరేగింపు బయలు దేరి కొత్తపేట్,వెంకటాపూర్, బిస్మిల్లా కాలనీ, షాహీన్ నగర్,వాదీ ఏ హుదా, జల్ పల్లి గేట్,గుండా 16న ఉదయం పహాడిషరీఫ్ దర్గాకు సందల్ ఊరేగింపు చేరుకుంటుందన్నారు. సందల్ దర్గాకు సమర్పణ, అనంతరం అన్నదానం నిర్వహించి, సాయంత్రం దీపారాధన (చిరాగన్ ) వెలిగిస్తారు. 17న ఖురాన్ పఠనం, 18న నిజాం ట్రస్ట్ ఆధ్వర్యంలో పంజెష నుంచి పాహడిషరీఫ్ దర్గా కు సందల్,19 ఉదయం నిజాం ట్రస్ట్ సందల్ సమర్పణ, సాయంత్రం మిలాద్ షరీఫ్ పఠనం ఉంటుందన్నారు. పహాడిషరీఫ్ పోలీసుస్టేషన్ నుంచి సర్కారి సందల్ సమర్పిస్తారు. 21న పూలమాల సమర్పణ, ఖురాన్ పఠనంతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయి.: దర్గాకుగల చారిత్రక నేపథ్యం...బాబా షర్ఫుద్దీన్ దక్షిణాదిలోని హైదరాబాద్ లో అటవీ ప్రాంతంగా ఉన్న ఎత్తయిన పహాడిలో ప్రార్థనలు చేశారు. బాబా షర్ఫుద్దీన్ పూర్తి పేరు సయ్యద్ షర్ఫుద్దీన్. 586 హెజ్రీ 16, షాబాన్ రోజున ఇరాక్ లో జన్మించారు. హిజ్రీ 631లో భారతదేశం వచ్చారు. 640) హిజ్రీ లో నిజాం స్టేట్ (దక్కన్)కు చేరుకుని ఇక్కడే నివసిస్తూ హిజీ 687 లో స్వర్గస్తులయ్యారు. బాబా షర్ఫుద్దీన్ భారతదేశం వచ్చిన ప్పుడు వారి వయస్సు 46 సంవత్సరాలు వారు 101 సంవ త్సరాల వయస్సులో మృతిచెందారు. ఢిల్లీలో నివాసముండే గురువు షా బుద్దీన్ సహెర్వర్ ఆదేశాలపై దక్కన్ కు బయలుదేరి. బాలాపూర్ గ్రామంలో 10 సంవత్సరాలు నివాసముండి నేటి పహాడిషరీఫ్ అటవీ ప్రాంతంగా ఉన్న ఎైన ప్రాంతంలో ప్రార్థనలు నిర్వహించారన్నది భక్తుల విశ్వాసం.::ఉర్సు కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు జల్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ బి వెంకట్రామ్...ఉర్సుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపాలిటి తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం బస్సు సౌకర్యం, వాటర్ వర్క్స్, విద్యుత్,హెల్త్, అగ్నిమపాక, పోలీస్ శాఖ, అధికారులతో సమావేశం నిర్వహించమనీ, మున్సిపల్ సిబంది ఊర్సు ఉత్సవాలు ముగిసే వరకు అందుబాటులో ఉంటారన్నారు. కావలసినన్ని మంచి నీటి సరఫరా అందించి, విద్యుత్ అంతరాయము లేకుండా సరఫరా చేస్తామన్నారు. అవసరమైతే మొబైల్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తాం అని కూడా తెలిపారు.బాబా షర్ఫుద్దీన్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లు చేస్తున్నామని, బాలాపూర్ నుంచి సందల్ కాలి నడకన వస్తుందని దర్గా మతవల్లి పెద్దలు తెలిపారు.అందరి సహకారంతో ఉర్సు ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహిస్తాం,ఇక్కడ జరిగే నిత్యన్నదానంపై ఆధార పడి, వందలాది మంది యాచకులు ఉంటారన్నారు.::ప్రత్యేక బలగాలతో బందోబస్తుపహాడీషరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి: :ఉత్సవాలను పురస్కరించుకొని భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. 15న రాత్రి ప్రధాన ఊరేగింపున దారి పొడవునా ప్రత్యేక బలగాలు, రోప్ పార్టీలతో ఉన్నతాధికారుల పర్యవేక్షణలో బందోబస్తు కొనసాగుతుంది. దర్గా నిర్వాహకులు కూడా వలంటీర్లను నియమిం చుకోవాలి.ఉత్సవాలకు శాంతి యుత వాతావర ణంలో జరుపుకోవాలని,సంప్ర దాయంలో భాగంగా పోలీస్ స్టేషన్ నుంచిసర్కారి సందల్ నిర్వహిస్తామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

### ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

## కిచ్చన్నగారి లక్ష్మన్న భరోసా...పుట్టగల్ల జగనన్న సహాయం

### భాస్కర్ భార్య దశదిన కర్మకు 50వేలు ఆర్థిక సహాయం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 13): గుర్రం గూడ కాంగ్రెస్ నాయకుడైన భాస్కర్ భార్యదశ దిన కర్మకు నాదర్గుల్ జగన్ 50వేలు ఆర్థిక సహాయం చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇటీవల గుర్రం గూడలో దళిత కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ భార్య మృతికి సంతాపం తెలిపిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం దశదినకర్మ ఉండడంతో రాత్రి తన వ్యక్తిగత సిబ్బంది అలర్ట్ చేసి భాస్కర్ కు సహాయం అందించాలని ఆదేశించారు. నాదర్గుల్లో పుట్టగల్ల జగన్ కేఎల్ఆర్ సమాచారం చేరవేయడంతో 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నిరంతరం కార్యకర్తల ఇబ్బందులకు అండగా ఉండే కీచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఇవాళ దశదినకర్మ ఉందని తెలుసుకొని దళిత నాయకుడు కుటుంబానికి అండగా నిలవడంపై బడంగ్పేట్ కార్పోరేషన్ నాయకుల పక్షం హర్షం వ్యక్తం చేశారు.

## బీజేఎంసీలో షబ్ ఈ భరత్ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని బీజేఎంసీ కమిషనర్‌కు వినతి



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిర్వహించబోయే షబ్ ఈ భరత్ కార్యక్రమానికి ఏర్పాట్లను చేపట్టాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్రకు ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ ఉపాధ్యక్షులు నదీమ్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నదీమ్ మాట్లాడుతూ.. స్థానికంగా షబ్ ఈ భరత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో మసీదుల వద్ద ఏర్పాట్లను చేపట్టాలని కోరామని తెలిపారు. ప్రధానంగా ఫాగింగ్, వీధిదీపాల మరమ్మతులు, రోడ్ల వంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా అభ్యుదయనగర్ కాలనీ నుంచి కాళీ మందిరం ప్రాంతంలో వీధిదీపాల మరమ్మతులు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. త్వరలోనే ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఏసీఎఫ్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు, ఖుత్బుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన వేణుగోపాలస్వామి రథోత్సవం



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13) : మండలంలోని ఆరుట్ల గ్రామంలో గురువారం శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం వైభవంగా సాగింది. రథోత్సవం సందర్భంగా రథంలో వేణుగోపాలస్వామి, రుక్మిణి, సత్యభామల విగ్రహాలను శుభముహూర్తాన వేద పండితులు అధిరోహింపజేయగా భక్తులు భజన కీర్తనల స్మరణలతో మార్మోగుతూ ముందుకు కదిలించారు. రథాన్ని పూలమాలలతో అందంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతా మూర్తులను మంగళ వాయిద్యాల మధ్య, భజనలతో భక్తులు రథంపైకి చేర్చారు. ఈ రథోత్సవ కార్యక్రమం సందర్భంగా కళాకారుల ఆటపాటలతో ముందుకు సాగింది. రథోత్సవాన్ని చూడటానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు, భక్తులు, ఆలయ కమిటీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి 25వేల రూపాయలు చేయూత



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః పేద విద్యార్థులకు సాయం చేయడంలో ముందుంటామని రెడ్డి పౌండేషన్ సభ్యులు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని మణికొండ రెడ్డి పౌండేషన్ ఆద్వర్యంలో యూనిసెంట్ స్కూల్ 10వ తరగతి చదువుతున్న సిరిపూర్ణికి ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో తల్లి దేవిప్రియా ఆద్వర్యంలో 25వేల రూపాయలను ఆర్థిక సహయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు సుభాష్ చంద్రారెడ్డి, శరత్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, రాధా, సైదిరెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాస్‌లురెడ్డి, బొద్ద శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వం



-విద్యాశాఖమంత్రిని వెంటనే నియమించాలి
-ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్

చేవెళ్ల, మేజర్న్యూస్(ఫిబ్రవరి 13)ః ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆటలా డుతుందని, విద్యాశాఖ మంత్రిని ఇప్పటి వరకు నియమించకుండా విద్యా శాఖను ఆనాథ చేసిందని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ అన్నారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.... గత కొన్ని రోజులుగా తెలంగాణలోని పలు జిల్లాలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఈ ఘటనకు ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నించారు. ప్రైవేట్ విద్యరంగాల్లో విద్యార్థులపై ఒత్తిడి తెచ్చి విచ్చలవిడిగా ఫీజులు వసూల్ చేయడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యాకమిషన్ ఒక చట్టం తెచ్చి విద్యార్థులకు భరోసా ఇవ్వాలని సూచించారు. విద్యాశాఖకు కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో సరైన వాటా ఇవ్వకుండా విద్యార్థులను, విద్యారంగాన్ని చులకనగా చూస్తుందన్నారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఉచిత రవాణ సౌకర్యం కల్పించాలన్నారు.



## సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుటాం : యువజన సంఘం అధ్యక్షుడు డి.హరీష్

కందుకూరు, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 13): సామాజిక కార్యక్రమాలతో ముందుటామని యువజన సంఘం అధ్యక్షుడు డి.హరీష్ అన్నారు. కందుకూరు మండలం కొత్తూర్‌లో ప్రగతి యువజన సంఘం నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా దయ్యాల హరీష్, ఉపాధ్యక్షుడు మీగడ హరిప్రసాద్, ప్రధానకార్యదర్శి కర్నాటి ఆకాష్, కోశాధికారి ఆయిల మల్లేష్, కార్యవర్గ సభ్యులు దయ్యాల శివకుమార్, కాటం విష్ణు,. జి.హరీష్, డి.అఖిల్, సలహదారులు దయ్యాల శ్రీకాంత్, మీగడ శ్రీకాంత్, కర్నాటి శ్రావణ్ కుమార్, కర్నాటి సాయి, కర్నాటి రాజేష్, దయ్యాల రాజు,పగిడిపాల గణేష్, బొక్క శేఖర్‌రెడి లను ప్రకటిచారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 'ప్రత్యేక'మా.. పొడిగింపా..?

- నేటితో ముగియనున్న 'సహకార' పాలకవర్గాల గడువు.
- ఆరు నెలల వరకు ఎన్నికలు అనుమానమే..?
- పదవీకాలం పొడిగించాలని కోరుతున్న చైర్మన్లు
- స్పెషలాఫీసర్ల నియామకానికి అధికారుల కసరత్తు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13)ః అన్నదాతకు సాగుపరమైన సేవలనందిస్తూ వారికి క్షేత్రస్థాయిలో అండగా నిలుస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గాల గడువు నేటితో ముగియనుంది. వీటికి ఇప్పట్లో ఎన్నికల నిర్వహణ జరిగే అవకాశం కనిపించడం లేదు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల మాదిరి గానే ప్రత్యేకాధికారుల పాలన అనివార్యం కానున్నట్లు తె లుస్తోంది. అయితే ప్రభుత్వం గడువు పొడిగిస్తుందా లేక ప్రత్యేకాధికారుల పాలనకే గ్రీన్‌సిగ్నల్ ఇస్తుందా అనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.ఇదిలా ఉంటే సొసైటీల ప్రత్యేకాధికారుల నియామకానికి జిల్లాలోని సహకారశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**నేటితో ముగియనున్న పదవీకాలం ..**

పీఏసీఎస్‌లకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 14న ఎన్నికలు నిర్వహించింది.సొసైటీ పరిధిలో ఎన్నికైన చైర్మన్లతో అదే నెల 25న డీసీసీబీ,డీసీఎంఎస్ చైర్మన్,వైస్‌చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు.పలువురు డైరెక్టర్లను సైతం ఎన్నుకున్నారు.ఈ పాలకవర్గాల గడువు నేటితో పూర్తవుతుంది.సాధారణంగా సొసైటీల కాలపరిమితి ముగిసే ఆరు నెలల ముందుగానే ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ చేపడుతుంది.గడువు వరకు పూర్తిచేసేది.అయితే ప్రస్తుతం వీటి నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే పరిస్థితి కూడా కనిపించడం లేదు.దీంతో ప్రత్యేకాధికారుల పాలన అనివార్యంగా మారింది.అయితే పలువురు అధికార పార్టీ



డీసీసీబీ,డీసీఎంఎస్ చైర్మన్లు తమ పదవీకాలాన్ని పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం పాలకవర్గాల గడువును పొడిగిస్తుందా లేక ప్రత్యేకాధికారుల పాలనకే ఆసక్తి చూపుతుందా అనే దానిపై ఆసక్తికరంగా మారింది.

**ప్రత్యేకాధికారుల నియామకాలకు కసరత్తు..**

ప్రత్యేక పాలనకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదు.అయితే పంచాయతీ,మండల,జిల్లా పరిషత్‌లకు ప్రభుత్వం ఇప్పటికే స్పెషలాఫీసర్లను నియమించిన సంగతి తెలిసిందే.సహకార సంఘాలకు సైతం అదే మాదిరిగా ప్రత్యేధికారుల పాలనకే మొగ్గు చూపే అవకాశముంది.ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలో సహకార శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించిన ట్లు తెలుస్తుంది.ఎంపీడీవో,తహసీల్దార్ స్థాయి అధికారులను సొసైటీలకు ప్రత్యేకాధికారులు గా నియమించవచ్చునే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో సొసైటీకి ఒక్కో ప్రత్యేకాధికారిని నియమిస్తారా లేక రెండు,మూడు సొసైటీలను కలిపి వారిని నియమిస్తారా అనేది చర్చనీయాంశంగా మారింది.

**రైతుకు వెన్నుదన్నుగా..**

జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు సాగుపరంగా అవసరమైన ఎరువులు, విత్తనాలు, పంట రుణాలను క్షేత్రస్థాయిలో అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నాయి.పలు సొసైటీలు ధాన్యం కొనుగోళ్లను సైతం చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(డీసీసీబీ), జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్(డీసీఎంఎస్) ఆధ్వర్యంలోనే రైతులకు సేవలందిస్తున్నాయి.

**ఎలాంటి ఆదేశాలు అందలేదుఃనాగలింగ చారి ఇంచార్జ్ జిల్లా సహకార శాఖ అధికారి**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల గడువు ఈనెల 14వ తేదీతో ముగియనుంది. అయితే ప్రత్యేకాధికారులను నియమిస్తుందా లేక పాలకవర్గాల గడువు పొడిగిస్తుందా అనేదానిపై ఇంకా ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు అందలేదు.ప్రభుత్వ ఆదేశాలకను గుణంగా చర్యలు తీసుకుంటాం.

# విద్యార్థులకు షీ టీమ్స్‌పై అవగాహన సదస్సు




చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః చౌడాపూర్ మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పరిగి డివిజన్ షీ టీం సభ్యురాలు మనిషా, శోభారాణి ఆధ్వర్యంలో జెడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పాఠశాల విద్యార్థులకు షీ టిమ్స్ పట్ల అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో షీ టీమ్స్ సభ్యురాలు మనిషా, శోభారాణి మాట్లాడుతూ షీ టీమ్స్ అనేది తెలంగాణ పోలీసుల విభాగంలోని మహిళల భద్రత, రక్షణ కోసం ఏర్పాటు చేసిన బృందం అని ఈ బృందాలు పాఠశాల విద్యార్థినులపై, మహిళలపై వేధింపులు అసభ్యకరమైన ప్రవర్తనలు ప్రవర్తించిన వారికి చట్టపరంగా శిక్ష విధిస్తారు అని చెప్పడం జరిగింది. మీపై ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే డైల్ నెంబర్ 100 మరియు 181 సంప్రదించాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. అదేవిదంగా బాల్య వివాహాలను నిరోధించడానికి కూడా కృషి చేస్తామన్నారు. బాల్య వివాహాలు అరికట్టడానికి 1098 కి కాల్ చేయండి అని విద్యార్థులకు సూచించారు.షీ టీమ్స్ ను తెలంగాణ రాష్ట్రంలో 2014 అక్టోబర్ 24న ప్రారంభించడం జరిగింది కావున గ్రామాలలోని ప్రజలు సద్వినియోగపరచుకునే లా విద్యార్థులు కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళలు, విద్యార్థినులను వేధిస్తున్నారని బాధితులు ఫిర్యాదు చేస్తే షీ టీమ్స్ బృందాలు రంగంలోకి దిగి మఫ్టీలో ఉండి నిఘా పెడతారు.ఆకతాయిలను గుర్తించిన తర్వాత వారు చేసే పనులను రహస్యంగా రికార్డింగ్ చేస్తారు. రెండు, మూడు రోజులు చూస్తారు. తర్వాత బాధితులను పట్టుకొని రిమాండ్కు తరలిస్తా రు. ఇలా మొదటి సారి పట్టుబడితే తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి పంపిస్తారు. రెండోసారి ఇలా పట్టుడితే మాత్రం కేసు నమోదు చేస్తారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి, పాఠశాల చైర్మన్ అలవేలు రెడ్డి, ఉపాధ్యాయుల బృందం,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతినిత్యం సాధన చేసి దైవచింతన అలవర్చుకోవాలి

## గురు స్వామి కమ్మరి భూపాలా చారి



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః పాలలో నుండి నెయ్యిని తీసుటకు ఎంత కష్ట పడాలో భగవంతుని సాన్నిధ్యం చేరుటకూ సాధన చేయాలని గురుస్వామి శ్రీ కమ్మరి భూపాలాచారి తెలిపారు. చౌడాపూర్ మండల కేంద్రంలో తొంబ చిన్నయ్య స్వగృహంలో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ అత్యంత వైభవంగా సుమారు 800 వందల మంది శివ స్వాములతో కలిసి కనుల పండుగగా గురుస్వామి శ్రీ శ్రీ కమ్మరి భూపాలాచారి, కమ్మరి నర్సింలు,ఎరుకలి యాదయ్య,మారుతీ చారి ఆధ్వర్యంలో శివ స్వాముల పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మరి భూపాలా చారి గురుస్వామి మాట్లాడుతూ... శివ స్వాములు సమయానికి పూజ కార్యక్రమలను సందర్శించి శివానుగ్రహం పొందాలని అన్నారు. అలాగే శివ పంచాక్షరీ మంత్రమంలో ఆ పరమేశ్వరుడు దాగి ఉన్నాడని, సాధన ద్వారా దర్శన భాగ్యం కలుగుతుం దని అన్నారు. ఎనకటి (పురాతన) కాలంలో యోగులు,ఋషులూ తదేక నిష్టతో తపమాచరించి శివానుగ్రహం పొందేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోండి యాదయ్య ,సత్య నారాయణ, రామకృష్ణ,నర్సింలు, వెంకట్ రాం రెడ్డి,చౌడాపూర్ గురుస్వాములు కమ్మరి నర్సింలు, ఎరుకలి యాదయ్య, జకారం గురుస్వామి మారుతీ చారి, కుల్కచర్ల చెన్నయ్య, హరీష్, అంజి, నర్సింలు,శివ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవజాతి మనుగడకు జీవనాధారమైన మొక్కలను ప్రతి ఒక్కరూ నాటి సంరక్షించాలి

- మాజీ ఎంపిపి, ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి
- మాజీ ఎంపి సంతోష్‌రావు చాలెంజ్‌ను స్వీకరించి మొక్కలు నాటిన శ్రీనివాస్‌గౌడ్, మాధవరెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి,13): సమస్త మానవజాతి మనుగడకు మొక్కలే జీవనాధారమని, మొక్కలను పెంచడం ద్వారా పచ్చదనం పెరిగి పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఈనెల 17న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్‌రావు విసిరిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌ను శ్రీనివాస్‌గౌడ్, మాధవరెడ్డి స్వీకరించి గురువారం బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్ల నరికివేతతో లోపిస్తున్న పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి భావితరాలకు భవిష్యత్తును ఇవ్వాలని అన్నారు. దేశమంతా పచ్చదనంతో మురవాలని కృషి చేస్తున్న సంతోష్‌రావు కేసీఆర్ జన్మదినం నేపథ్యంలో విసిరిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌ను ప్రతి ఒక్కరూ స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, అంజిగౌడ్, గోపాల్‌రెడ్డి, అన్నూ, రాజాచారి, సదానంద్, నజీర్, నాగరాజు, నవీన్, లక్ష్మయ్య, సిరాజ్ పాల్గొన్నారు.

# మంత్రి దామోదరను సన్మానించిన మొగులన్న


ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 13):తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మను తెలంగాణ దళితదండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల మొగులన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి శాసనసభలో ఎస్సీ వర్గీక రణ బిల్లు ప్రవేశపెట్టి అమోదింపజేశారని, వర్గీకరణ,, 9శాతం రిజర్వేషన్లకు కృషి చేసిన సీఎంతో పాటు దామోదర రాజనర్సింహ, జూపల్లి, పొంగులేటి లకు మొగులన్న కృతజ్ఞతలు తెలియజేశారు. మాదిగల పక్షపాతిగా సీఎం రేవంత్‌రెడ్డి నిలిచారని మొగులన్న ఈ సందర్భంగా అన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13)ః దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ పాఠశాలలో రాగి జావా మధ్యాహ్న భోజనాలు నిర్వహిస్తున్న పాఠశాల లాల్య నాయక్ రోజు నిర్వహించే మధ్యాహ్నం భోజనం ను పాఠశాల లో మెనూ ప్రకారం రోజు వెయిస్తారు. ఒక రోజు గుడ్లు ఇంకొరోజు రాగి జావా రోజువారీ మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం నిర్వహించే విదంగా పాఠశాల సిబ్బంది అందరూ రోజు ఒక టీచర్ బాధ్యతగా తీసుకొని విద్యార్థులను వరస క్రమం లో నిలపెట్టి భోజనం వడ్డించాలని విద్యార్థులు అందరూ కూడా వరుస క్రమం లో కూర్చొని భోజనం చేయడం జరుగుతుంది. మధ్యాహ్నం భోజనం సిబ్బందికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ సూచనలు సలహాలు ఇచ్చి రుచికరమైన భోజనం ను కిష్టాపూర్ విద్యార్థులందరికి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాలొగొన్నారు.

# దోమ మండల నూతన ఎంపీడీవోగా పి.గ్యామ




దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13)ః
దోమ మండల నూతన ఎంపిడిఓగా పి. గమ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు కీసర మండలం ఎంపిడిఓ పని చేసిన ఆయన దోమ మండలనికి బదిలీపై వచ్చారు.

# పెండింగ్ పాలబిల్లులు చెల్లించాలని పాడిరైతుల నిరసన

★కార్యక్రమంలో పాల్గొని పాడిరైతుల ఆందోళనకు మద్ధతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): విజయడైరీ ద్వారా తమకు రావాల్సిన రెండున్నర నెలల బకాయి పాలబిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం కడ్తాల్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై పాడిరైతులు స్థానిక శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారిపై పాలు పారబోసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ , మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై పాడిరైతుల ఆందోళనకు మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ డైరీ ద్వార రెండు నెలల 15 రోజులు పాల బిల్లులు పాడిరైతులకు అందాల్సిఉందని, బకాయి బిల్లులు కడ్తాల్ పరిధిలో నాలుగు వేల మంది రైతులకు రెండు నెలల 15 రోజులకు గాను 17 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. బిల్లులు సకాలంలో అందక పాడిరైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. అంతకుముందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాడిరైతులతో కలిసి పూలమాలవేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, బిజెపి మండల అధ్యక్షుడు మహేష్, అశోక్ రెడ్డి విజయ డైరీ పరిధి పరిధి రైతు సంఘాల అధ్యక్షులతో పాటు బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు కడారి రామకృష్ణ, పాడిరైతులు, నాయకులు రంగయ్య, ఎలమందరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మోహన్‌రెడ్డి, కృష్ణయ్య, సుధాకర్, మోహన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, జంగయ్య, రంగనాయక్, సిహెచ్ మహేష్, రాజు, మల్లేష్, కొండల్, లాలు, రవి, వెంకట్ రాములు, అంజయ్య ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన ఆశ్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 13): ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకటేష్ తో పాటు మాతృదేవోభవ నిర్వాహకులు మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని బాగుచేసి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. నగరంలోని నాంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో మతిస్థిమితం సరిగా లేక మాసిన బట్టలతో పెరిగిన జుట్టు గడ్డంతో ఏదో ఆలోచిస్తూ దిగులుగా కూర్చున్న వ్యక్తి కనిపించడంతో మాతృదేవోభవ అనాధాశ్రమం ఆధ్వర్యంలో అతనిని చేరదీసి ఆశ్రయంలో ఆశ్రమం కల్పించి కొన్ని రోజుల క్రితం అతని గురించి వివరాలు కనుగోనగా తన పేరు అజీ అబ్రహం షాజీ అని చెప్పడం జరిగింది. అతనికి పునర్జన్మ కల్పించి ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో వైద్యం ఆశ్రమ నిర్వాహకుడు గట్టి గిరి అందిం చారు. అలాగే ఆధార్ కార్డు తీసుకుని ప్రయత్నం చేయగా అతనికి ఇంతకుముందు ఆధార్ కార్డు ఉండడంతో ఫింగర్ ప్రింట్ ద్వారా అతని చిరునామా కనుక్కోవడం జరిగిందన్నారు. ఆధార్ కార్డులో ఉన్న మొబైల్ నెంబర్కు కాల్ చేస్తే తమ కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో అతని తల్లి రెజిని అబ్రహం ఆశ్రయానికి వచ్చి తన కుమారుని చూసి బోరున ఏడ్చారు. సంవత్సరం నుంచి తమ కుమారుడి ఆచూకీ కోసం ప్రయత్నం చెయ్యని చోటు అంటూ లేదుఅని అన్నారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేష్ సమక్షంలో అజి అబ్రహం షాజీ ను తల్లి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ... పోలీసు వారు చేయాల్సిన పనిని తన భుజాలపై వేసుకొని మాకు ఎంతగానో సహకరిస్తూ, వందల మంది అభాగ్యులను చేరదీసి తన కుటుంబ సభ్యులకు చేర్చిన గొప్ప ఘనత కలిగిన వ్యక్తి గిరి అనే కొని యాడారు. మాతృదేవోభవ ఆశ్రయం ఇలాగే గొప్ప కార్యక్రమాలు చేయాలని పోలీసు వారి పూర్తి సాయ సహకారాలు ఆశ్రమానికి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టుగిరి ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేష్ అజి అబ్రహం షాజి, తల్లి రెజిని అబ్రహం ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డిని సన్మానించిన మహిళా సంఘాల సభ్యులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో చేపట్టిన అభివృద్ధిలో మాజీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి పాత్ర చిరస్మరణీయమని మహిళా సంఘాల సభ్యులు అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ మాజీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డిని మహిళా సంఘాల సభ్యులు మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ కౌన్సిలర్ స్థానికంగా ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. కష్టంతో ఎవరు వచ్చి సహాయం కోరినా వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేశారని వివరించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తాను కౌన్సిలర్‌గా సంతృప్తికరంగా ప్రజలకు సేవలు అందించానని గుర్తు చేశారు. తనకు ఇంత మంచి అవకాశం కల్పించిన ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడిపని చేస్తానన్నారు. ప్రజలకు సేవ చేయడమే ప్రధాన ఎజెండగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు తనకు పదవి ఉన్నా లేకున్నా సేవా కార్యక్రమాలు ఆగవని వెల్లడించారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది

### రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 13): దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది, రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచులూరు సందర్శించి ... అక్కడి పదవ తరగతి విద్యార్థులతో ... క్లాస్ రూమ్ ఇంట్రాక్షన్ లో భాగంగా విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేశారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని , ఈ దశలో ప్రతి ఒక్కరు చదువుపై ఏకాగ్రత నిలిపి ముందుకు సాగాలని , పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ ఎక్కువ సమయం చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో స్మార్ట్ క్లాస్ రూమ్స్ జరుగుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయా విషయాలలో విద్యార్థుల అభ్యసన తీరును పలు ప్రశ్నలు వేసి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఈ నెల రోజులు అత్యంత కీలకమైనటువంటి సమయమని గుర్తు చేశారు. ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం అందుతున్నట్లు గమనించారు. ప్రభుత్వం విద్యార్థులకై అందజేస్తున్న సౌకర్యాలను సక్రమంగా వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని తెలియజేశారు. ఉపాధ్యాయులకు విద్యా సంబంధిత విషయాలపై తగు సూచనలు చేస్తూ...ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం అమలవుతున్న తీరును పర్యవేక్షించారు. ఈయన వెంబడి జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు, మండల విద్యాధికారి నరసింహ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిలుకూరు బాలాజీ పూజారి రంగరాజన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13 ) చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన పూజారి రంగరాజన్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం చిలుకూరి దేవాలయప్రాంగణం లో పూజారి రంగరాజన్ ను ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులతోకలిసిపరామర్శించారు. రామ రాజ్యం పేరు తో విచక్షణ లేకుండా ప్రవర్తించి, భౌతిక దాడి చేసిన రాఘవరెడ్డి అతని సభ్యుల ప్రవర్తన ను ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా తీవ్రంగా ఖండించారు. మునివాహన సేవలాంటి కార్యక్రమం లో భాగంగాదళితుణ్ణి బుజాలపైన మోస్తూ ఆలయ ప్రవేశం చేయించడం.సమాజం లో అసమానతలు రూపుమాపెందుకు కృషి చేస్తున్న ఒక గొప్ప వ్యక్తి పైన దాడి జరగడం విచారకరమని, దాడి చేసిన వారి వెనుక ఎంత బలమైన వ్యక్తులు ఉన్న కూడా వారిని చట్టప్రకారం కఠినం గా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటీవంటి దాడులను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని కోరారు. పూజారిని కలిసిన వారిలో మ్యాతరీ బలరాం, దేవేంద్ర అప్ప, దివంగత కర్నె శ్రీశైలం సతీమణి సుమలత, వెంకటేష్ పలువురు ఉన్నారు.

# శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ




మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూరి టౌన్‌షిప్‌లో ఉండే తుల్జారాం దేవాలయంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి శ్రీ శివదుర్గ మాత శ్రీ రమా సహిత సత్యనారయణ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఉంటుందని ఆలయ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ తేది నుండి 16 తేది వరకు పూజా కార్యాక్రమాలు ఉన్నాయని ఆదివారం రోజు విగ్రహ ప్రతిష్ట ఉంటుందని ప్రతి ఒక్కరు తప్పకుండా రావాలని కొరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని అన్నారు.

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడి మాతృమూర్తికి ప్రముఖుల నివాళి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): కడ్తాల్ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కందికంటి మల్లేష్‌గౌడ్ మాతృమూర్తి యాదమ్మ ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు గురువారం కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని ఎంబిఎ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ , సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, కర్కల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా కార్యదర్శి పాత్లావత్ లచ్చిరాంనాయక్‌తో పాటు వివిధ పార్టీల నేతలు, పలువురు పాత్రికేయులు హాజరై యాదమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లేష్‌గౌడ్, ఆయన కుటుంబీకులను పరామర్శించారు. కార్యక్రమంలో కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల మండలాల పాత్రికేయులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ● డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః కుల్కచర్ల మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా అధికారం చేపట్టి మార్కెట్ యార్డును ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మార్కెట్ ను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా వ్యాపారులు రైతుల ధాన్యం క్రయవిక్రయాలు జరిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఆనందం, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు తమ్మలి రాంచంద్రయ్య, రాంచందర్ నాయక్, భరత్ కుమార్ రెడ్డి మండల నాయకులు వెంకటయ్య గౌడ్, మహేష్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని శ్రామికునిగా కృషిచేసిన మహానీయుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు, కడుమూరి ఆనందం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, కులకచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, బ్లాక్ బి అధ్యక్షుడు, కులకచర్ల మండలం దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, దేవనోని గూడ వెంకటయ్య, కులకచర్ల మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ తుప్పలి వెంకటేశం, మాజి దళిత సంఘాల అధ్యక్షులు గజ్జి లక్ష్మయ్య, మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గడ్డం వెంకటయ్య, దళితసంఘాల కార్యదర్శి గుండుమల్ల నర్సింలు, మాజీ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఎర్రం రాములు, మాజీ సర్పంచ్ పోలేపల్లి చంద్రయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, అధికార ప్రతినిధి నల్లమల మొగులయ్య, సంఘం సలహాదారులు నాగని ఎల్లయ్య, సలాదారులు దగ్గుల సురేష్, సలహాదారులు ల్యగల లాలు, మహ్మదా బాద్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దానకారి సురేష్, ఎర్రవండ్ల పవన్, గోవర్ధన్, గజ్జి కృష్ణ, బక్కని రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూర్ వెంకటేష్, దొమ్మ బాబు, సలహాదారులు దొరిటి రాములు, ఎర్రం బచ్చాయ్య, బక్కని వెంకటయ్య , లింగంపల్లి రాజు, లింగంపల్లి వెంకట్, మేకుల యాదగిరి, శ్రీనివాస్, భీమయ్య, గుండుమల్ల వెంకటయ్య, పడగల భాస్క ర్, పుర్ర బాబు, అంజి, ప్రభాకర్, మాసగల రాములు, పోతగల బాలకృష్ణ, బక్కని శ్రీనివాస్, జంబు భీమయ్య, రాములు, శేఖర్, దొమ్మ వెంకట్, కుదురుటి భాను, నాగని మురళి, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలో బస్ డ్రైవర్ ఉద్యోగాలు

● మేడ్చల్ నిరుద్యోగులకు అద్భుత అవకాశం ● జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారిణి యం. రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః మేడ్చల్ జిల్లా నిరుద్యోగ యువతకు విదేశీ ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి, అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పనాధికారి యం. రాధిక గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ (టామ్ కామ్) ద్వారా జర్మనీలో బస్ డ్రైవర్ ఉద్యోగాల నియామక ప్రక్రియ ప్రారంభమైంది. ఎంపికైన అభ్యర్థులకు నెలకు యూరో 2,400 (సుమారు రూ. 2,13,000/-) జీతం లభించనుంది. ప్రారంభ ఒప్పంద కాలం రెండు సంవత్సరాలు, పనితీరు ఆధారంగా పొడిగింపు అవకాశం ఉంది. ప్రయాణీకుల భద్రత, సమయపాలన పాటించడంతో పాటు టికెట్ల విక్రయం నిర్వహించాల్సి ఉంటుంది. షెడ్యూల్ వివరాలు ప్రయాణీకులకు తెలియజేయడం, బయలుదేరే ముందు వాహన తనిఖీ చేయడం, ఆదాయ నిర్వహణ పద్ధతులను పాటించడం వంటి బాధ్యతలు కూడా ఉంటాయి. అభ్యర్థుల వయస్సు 24-40 సంవత్సరాల మధ్య ఉండాలి. కనీస విద్యార్హత 10వ తరగతి లేదా అంతకంటే ఎక్కువగా ఉండాలి. కనీసం 2 ఏళ్ల హెవీ మోటార్ వెహికల్ లైసెన్స్ కలిగి ఉండాలి. ఇంగ్లీష్ భాషలో ప్రావీణ్యం తప్పనిసరి. టామ్ కామ్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు జర్మన్ భాషా శిక్షణ ( ఏ2 స్థాయి వరకు) జనవరి 2025 నుంచి ప్రారంభం కానుంది. పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఆసక్తిగల అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను tom-comgermanynonhealthcare@gmail.com కి పంపాలి లేదా ’91 81252 51408, 94400 49645, 040-2334-2040 ఫోన్. నంబర్లలో సంప్రదించాలి. ప్రభుత్వ ప్రోత్సాహంతో నేరుగా జర్మనీలో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పనాధికారి యం. రాధిక సూచించారు.

# దోమ మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం





దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13)ః
దోమ మండల విద్యాధికారి వెంకట్ దోమ మండలంలో ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లడుతూ అన్ని పాఠశాలలో 100% అపార్ ఐడి జనేరేట్ చెయ్యాలి ప్రతి విద్యార్థికి అన్ని సామర్థ్యాలు రావాలి ,యూ డైస్ లో ఉన్న అన్ని అంశాలను సరిగా పూర్తి చేసి పంపించాలి అలాగే,జీపీ , ఇ పీ ,ఎఫ్ పి ,ఎఫ్ ఏ 1,ఎఫ్ ఏ 2,ఎఫ్ ఏ 3,ఎస్ ఏ 1,100% పూర్తి చెయ్యాలి ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్, మిడ్ లైన్ పూర్తి చేయాలన్నారు, ఎఫ్ ఏ 4 పరీక్ష ను అన్ని పాఠశాలల్లో నిర్వహించాలి ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ ,ఎం డి ఏం మెస్సేజ్ 100% ప్రతి రోజు పూర్తి చెయ్యాలి ,బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలి,సి డబ్లు ఎస్ ఎన్ విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించాలి,ఏ పి పి సి ,మన ఊరు మన బడి వర్క్ పూర్తి చేసి స్టేట్మెంట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులుఏం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం : వేగంగా దూసుకొచ్చిన కారు.. పలువురికి గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన ద్విచక్ర వాహనాలు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి మూడుచింతపల్లి, కేశవరం గ్రామాల మధ్య ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన నిలిచి విద్యుత్ శాఖ అధికారుల పనితీరును పరిశీలిస్తున్న వారిపైకి వేగంగా వచ్చిన మహీంద్రా ఎక్స్‌యూవీ 300 కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. పలువురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం అల్వాల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ సంఘటన స్థలంలోనే వాహనాన్ని వదిలేసి పరారయ్యాడు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కొర్రెముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డిఈఓ విజయ కుమారి



డిజిటల్ క్లాస్ రూమ్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న డిఈఓ విజయ కుమారి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13) : పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధిశాఖ అధికారి విజయ కుమారి గురువారం సందర్శించి మధ్యాహానం భోజనం, విద్యార్థులను విద్యా బోధన విషయాలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసుల నిర్వాహణ, పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల సమయ పాలన, బోధన పద్దతుల తీరును పరిశీలించారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మధ్యాహనం భోజనం పరిశీలించి విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని అన్నారు. పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూంను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న వసతులు పట్ల, బోధన పద్దతులపై డిఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మధ్యాహనం భోజనం పరిశీలిస్తున్న డిఈఓ విజయ కుమారి.

## ప్రతాప్ సింగారంలో నవోదయ విద్యాలయం నిర్మాణానికి అధికారుల స్థల పరిశీలన



స్థల పరిశీలన చేస్తున అధికారులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13): మేడ్చల్ జిల్లాకు మంజూరైన నవోదయ విద్యాలయం నిర్మాణానికి పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారంలో గురువారం అధికారులు స్థల పరిశీలన చేశారు. కేంద్ర బృందానికి చెందిన జవహర నవోదయ కన్‌స్ట్రక్షన్ జనరల్ మేనేజర్ జీవి రెడ్డి, సిద్ధిపేట జిల్లా వర్గల్ జవహార్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి, తహశిల్దార్ ఎస్.రజిని, ఆర్ఐ కావ్య, మండల విద్యాధికారి తదితరులు ప్రతాప్ సింగారంలోని సర్వే నంబర్ 378లో నవోదయ విద్యాలయం నిర్మాణానికి స్థలం పరిశీలించారు.

# ఆరు గ్యారంటీల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

● ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
● అధికారులపై తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు అర్హులైన ప్రతి పేదవాడికి అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిడివో బాలశంకర్ అద్యక్షతన నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు చేరేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, ఎంత మంది రేషన్ కార్డులు కావాలని దరఖాస్తు చేసుకున్నారని ఎమ్మెల్యే పంచాయతీ కార్యదర్శులను ప్రశ్నించగా వారు సరైన సమాదానం చెప్పకపోవడంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. పది రోజుల తర్వాత మళ్లీ సమీక్ష సమావేశం నిర్వహించుకుందాం , అప్పుడు ప్రతి ఒక్క అధికారి పూర్తి సమాచారంతో రావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అధికారులందరూ ఎక్కడ నిర్లక్ష్యం వహించకుండా ఎవరు బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. మండలంలో అర్హత ఉన్న ఏ ఒక్క పేదవానికి సంక్షేమ పథకం అందకపోయిన ఆ బాధ్యత ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శిదేనని అన్నారు. అధికారులంటే ప్రజలకు జవాబుదారిగా ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ రావు, మండల ప్రత్యేకాధికారి సుజాత, మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాధ్ రెడ్డి, ఎంపివో ఉమారాణి, సీఐ మధు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గత 10 రోజులుగా బీసీ సంఘాలు చేస్తున్న ఉద్యమ ఫలితమే రీ సర్వే

● కులగణన రీ సర్వే బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ● సర్వేలో పాల్గొనని బీసీ ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ● బీసీ సంఘం సర్వే సిబ్బందికి సహకరిస్తుంది ● జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి

తాండూరు మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13)ః రాష్ట్రంలో మరోసారి కులగణన సర్వే నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించడాని స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. గతవారం రాష్ట్రంలో జరిగిన కుల గణన సర్వేను ప్రభుత్వం విడుదల చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో సర్వే జరగలేదని రాష్ట్రంలోని అనేక బీసీ సంఘాలు మేధావులు నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగా



జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సర్వేను పూర్తిగా వ్యతిరేకిస్తూ రీ సర్వే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా ఈనెల 16 నుండి 28 వరకు కుల గణన సర్వే నిర్వాహనకు ప్రభుత్వం అవకాశం కల్పించడం స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధతకు మార్చ్ మొదటి వారంలో అసెంబ్లీలో చట్టం చేయాలని నిర్ణయించడాని స్వాగతిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు కుల గణనలో పాల్గొనని బీసీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు నమోదు చేసే సర్వే సిబ్బందికి బీసీ సంఘం పూర్తి సహకారం అందిస్తుందని రాజ్ కుమార్ అన్నారు.

# కనుమరుగైతున్న వామ పంట

## మార్కెట్ లేక ఆసక్తి చూపని రైతన్నలు



పెద్దేముల్ మండలంలో సాగవుతున్న వామ (ఫైల్ ఫోటో)

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13):మండలంలో వామ పంట సాగు ఏటా ఘణనీయంగా తగ్గిపోతుంది. గతంలో పెద్దేముల్ మండలంలోని ఇందూరు, ఆత్కూర్, మారేపల్లి, గోట్లపల్లి, పెద్దేముల్, నాగులపల్లి, గోపాల్‌పూర్, రుద్రారం, బండమీదిపల్లి,హన్మాపూర్, గిర్మాపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో రైతులు సుమారు 100 ఎకరాలకు పైగా వామ పంటను సాగు చేసేది. అప్పట్లో అందుబాటుల్లో మార్కెట్ లేక, మద్దతు ధర దక్కర రైతులు వామ పంట సాగును తగ్గించుకుంటు వచ్చారు. ఇప్పుడు మార్కెట్లో ధరలు భాగ ఉన్న పంట సాగుపై ఆసక్తి చూపడం లేదు.గత రెండేళ్ల నుండి ధరలు అనుకూలంగా ఉన్నా పంట సాగు పూర్తిగ పడిపోయింది.ఎకరా పోలంలో కనీసం నాలుగు నుండి ఐదు క్వింటాళ్ల దిగుబడి వస్తే కాస్త చేసిన కష్టంకు లాభం వచ్చెదని,ఎకరాకు ఒకటి, రెండు క్వింటాళ్లు దిగుబడి వస్తే చేసిన కష్టంకు, పెరుగుతున్న మందుల ధరలకు, పెట్టుబడులకు సరిపోతుందని పలు గ్రామాల రైతులు అంటున్నారు.కనీసం క్వింటాళ్లు రూ.20వేలు ధర తగ్గకుండా మార్కెట్‌లో పలికితే చేసిన కష్టంకు, వచ్చిన దిగుబడికి లాభం ఉంటుందని అంటున్నారు.దానికి తోడు మార్కెట్ అందుబాటుల్లో లేక వికారాబాద్, మర్పల్లి ప్రాంతాలకు పండించిన పంటను అమ్ముకోవలసి వస్తుందని రైతులు చెబుతున్నారు.ప్రభుత్వం మద్దతు ధరతో పాటు మార్కెట్ సౌకర్యం కలించాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# ప్రజల సమస్యలపై కలెక్టర్‌కి వినతి పత్రం...

మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః ప్రజా సమస్యలను పరిష్కరించి వారికి మేలు చేయాలని సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాల ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్ సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని కలిసి వినతిప త్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణి కొండ మున్సిపల్ లోని పుప్పాలగూడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పక్కన 2019లో 45లక్షల రూపాయల బడ్జెట్‌తో బాబాసాహెబ్ అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని శంకు స్థాపన చేయగా, ఇంతవరకు ఆ భవన నిర్మాణం పూర్తి కాలేదని నిర్మాణాన్ని పూర్తి చేయాలని కొరారు. అలాగే పుప్పాలగూడ నుండి స్మశాన వాటికకు



సహదారిని పునర్నిర్మించాలని అన్నారు. మున్సిపల్ లోని వేల మంది ముస్లింలకు స్మశాన వాటి కకు స్థలం కేటాయించాలని కొరారు. ఈ కార్యక్రమ ంలో కుంబగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, ఉపేంద్రనాద్‌రెడ్డి, సంగం శ్రీకాంత్, రామ సుబ్బారెడ్డి, సుమన్, భానుచందర్, ఆరీఫ్ మహమ్మద్, సుమనళిని, హుస్సేన్, అశ్వక్ అలి, మణి, బొడ్డు శ్రీధర్, తిరుపతి, శేఖర్ పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి



దేవేందర్ (ఫైల్ ఫోటో)

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః అనుమానస్పద స్థితిలో విద్యార్థి మృతి చెందిన ఘటన కుల్కచర్ల మండల కేంద్రంలోని చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... మధ్గురు చిట్టంపల్లి తండాకు చెందిన చందర్, సోనీ బాయిల కుమారుడు దేవేందర్ (16) మండల కేంద్రంలోని గిరిజన వసతి గృహంలో పదో తరగతి చదువుతున్నాడు. కాగా బుధవారం రాత్రి తోటి స్నేహితులతో కలిసి టీ తాగి అందరితో కలిసి పడుకున్నాడు. ఉదయం నిద్ర లేవకపోవడంతో తోటి విద్యార్థులు నిద్రలో నుండి లేపగా ఎంతటికీ లేవకపోవడంతో హాస్టల్ సిబ్బందికి సమాచారం అందించారు. హాస్టల్ సిబ్బంది తక్షణమే 108కి ఫోన్ చేసి పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి దేవేందర్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. చేతికొచ్చిన కొడుకు అకస్మాత్తుగా మరణించడంతో కుటుంబ సభ్యుల రోదనలు విన్నంటాయి. తమ కుమారుడి మృతి పై అనుమానం ఉందని పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ అన్వేష్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కలెక్టర్‌కును కలిసిన మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణిగా డా. సి. ఉమా గౌరీ



కలెక్టర్‌కు పూల మొక్కను అందజేస్తున్న డిఎం అండ్ ఎచ్‌ఓ డా.ఉమా గౌరీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి 13)ః
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణిగా డా. సి. ఉమా గౌరీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ గౌతం పోట్రు (ఐఏఎస్)ను మర్యాదపూర్వకంగా కలుసుకొని, బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లాలో ఆరోగ్య సేవల పురోగతిపై చర్చించారు. ఆమె, ప్రభుత్వ వైద్య సేవల బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంగా సుభిక్షంగా ఉండాలి

● మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
● చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో కెఎల్ఆర్



బ్రహ్మోత్సవాలలో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంగా సుభిక్షంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని పులిమామిడిలో స్వయంభు చీకటి వెంకటేశ్వర స్వామి లక్ష్మీ సహిత కళ్యాణోత్సవంలో భాగంగా గురువారం కెఎల్ఆర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిచ్చెన్నకు పురోహితులు బాస్కర శర్మ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో దేప భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కృష్ణ నాయక్, గంగుల ప్రభాకర్‌రెడ్డి,రఘుపతి, బుక్క పాండురంగారెడ్డి, నరేందర్ రెడ్డి, అఫ్జల్ బేగ్, నారాయణ, యాదయ్యయ, బిక్షపతి, డిల్లీ శ్రీధర్, మునగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.